క్లుప్తంగా

నేడు అలంపూర్‌కు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

అలంపూర్‌ : ఈనెల 23న అలంపూర్‌కు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, గురుకులాల మాజీ కార్యదర్శి వస్తున్నట్లు బీఆర్‌ఎస్‌ నాయకులు శ్రీనివాస్‌ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలంపూర్‌ పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో నేతాజీ సుభాష్‌ చంద్రబోస్‌ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, గురుకులాల మాజీ కార్యదర్శి, బీఆర్‌ఎస్‌ నేత ఆర్‌ఎస్‌ ప్రవీణ్‌ కుమార్‌, స్థానిక నాయకులు హాజరవనున్నట్లు పేర్కొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు.. వ్యక్తికి గాయాలు



ఉండవెల్లి: మండలంలోని జాతీయ రహదారిపై ఇటిక్యాల పాడు శివారులో కర్నూల్‌ నుంచి కొండపల్లి వైపు వెళ్తున్న బైక్‌ను ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్‌ మీద ఉన్న జయరాముడుకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హైవే అంబులెన్స్‌లో కర్నూల్‌ జనరల్‌ ఆస్పత్రికి తరలించారు.

పట్టుబడిన వాహనాల వేలం



అలంపూర్‌ : పట్టణంలోని ఎక్సైజ్‌ సీఐ కార్యాలయంలో పట్టుబడిన వాహనాల వేలాన్ని ఎక్సైజ్‌ సీఐ హనుమానాయక్‌ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్విఫ్ట్‌ డిజైర్‌ కారును రూ.1,40,500కు, ఇండికా విస్టా కారును వేలం నిర్వహించగా ఒక వాహనం మాత్రమే ఓపెన్‌ వేలంలో విక్రయించినట్లు తెలిపారు.

ఉపన్యాస పోటీల్లో ప్రతిభ

శాంతినగర్‌ : వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థిని సానియా ఉపన్యాస పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచింది. జోగుళాంబ గద్వాల జిల్లా ఇంగ్లీష్‌ భాష టీచర్స్‌ అసోషియేషన్‌ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో సానియా జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని గ్రామస్తులు, ప్రధానోపాధ్యాయులు నరసింహ, ఉపాధ్యాయులు అభినందించారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



ఉండవెల్లి: మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం మెట్ల పూజ చేశారు. కార్యక్రమంలో అర్చకులు ఆంజనేయ శర్మ, ఆలయ ధర్మకర్త దామోదర్‌ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

అలంపూర్‌ రూరల్‌ : ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడి చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని టీఎస్‌ యూటీఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు రమేష్‌ డిమాండ్‌ చేశారు. మండల పరిధిలోని క్యాతూర్‌లో బుధవారం కాంప్లెక్స్‌ సమావేశం నిర్వహించారు. భోజన విరామ సమయంలో టీఎస్‌ యూటీఫ్‌ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం మాధవి, టీఎస్‌ యూటీఎఫ్‌ నాయకులు మద్దిలేటి, నాగరాజు, వెంకట్‌రాముడు, నాగరాజు, కృష్ణయ్య, పెద్దయ్యనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాక్షన్‌ ప్లాన్‌ సిద్ధం చేయాలి



అయిజ : విద్యార్థులలో భయాన్ని పోగొట్టేందుకు ఉపాధ్యాయులు యాక్షన్‌ ప్లాన్‌ సిద్ధం చేయాలని ఎంఈఓ రాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్‌ హెచ్‌ఎం తిమ్మారెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తాం



అమరవాయి గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్‌ లక్ష్మీనారాయణ

అయిజ: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందజేస్తామని జిల్లా అదనపు కలెక్టర్‌ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని బింగుదొడ్డి గ్రామంలో తహసీల్దార్‌ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకు అదనపు కలెక్టర్‌ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తీసుకున్న పంట రుణాలను కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని, కుటుంబ సభ్యులందరిరీ జతచేర్చి, రూ. 2 లక్షల లోపు ఉన్న రుణాన్ని మాఫీ చేశామని, సాంకేతిక సమస్యల వలన కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు. రైతు భరోసాతోపాటు గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

మల్దకల్‌ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్‌ లక్ష్మీనారాయణ సూచించారు. బుధవారం మండలంలోని తాటికుంట, అమరవాయి, పావనంపల్లి, నేతువానిపల్లి, దాసరపల్లి, మల్లెందొడ్డి, నాగర్‌దొడ్డి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, తహసీల్దార్‌ జుబేర్‌ మొయిద్దీన్‌, ఎంపీఓ రాజశేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

పుల్లూరులో..

ఉండవెల్లి: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని పుల్లూరు గ్రామ సభలో జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ నీలి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని పుల్లూరు, బస్వాపురం, బొంకూరు, మారమునగాల–2 గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు. పుల్లూరులోని రైతు వేదికలో గ్రామ సభ నిర్వహించగా ఎంపీడీఓ తిరుపతన్న ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ నీలి శ్రీనివాసులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌ యార్డ్‌ డైరెక్టర్‌ శ్రీకాంత్‌, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి..

అలంపూర్‌ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ మనోరమ అన్నారు. అలంపూర్‌ మున్సిపాలిటీలోని 5, 6, 7, 10 వార్డులో బుధవారం వార్డు సభలు నిర్వహించారు. వార్డు సభల్లో కార్యక్రమంలో నరసింహ్మలు, కృష్ణ, రామచంద్రుడు, రహమతుల్లా, ఆర్‌పీలు రాజేశ్వరి, మనీష, ధనుంజయ, సుంకన్న, వార్డు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

కొనసాగిన గ్రామ సభలు..

శాంతినగర్‌ : వడ్డేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రెండో రోజు గ్రామసభలు కొనసాగాయి. బుడమర్సు, కోయిల్‌దిన్నె గ్రామాల్లో బుధవారం ప్రత్యేక సభలు నిర్వహించారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ ప్రభాకర్‌, ఏపీఎం మహేష్‌, పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, టీఏ రఘు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,6,7,8 వార్డులో గ్రామసభలు నిర్వహించారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ధరూరు : గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జాంపల్లి, మాల్‌దొడ్డి, అల్వలపాడు, కొత్తపాలెం, కోతులగిద్ద, వామన్‌పల్లి, ఖమ్మంపాడు తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ వెంకట్రావు, ఎంపీడీఓ మంజుల, ఎంపీఓ సయ్యద్‌ ఖాన్‌, ఏఓ శ్రీలత, ఆర్‌ఐలు తిరుమలేష్‌, రవితేజ, ఏపీఎం శోభారాణి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గట్టులో..

గట్టు : మండలంలోని ఆలూరు, వాయిల్‌కుంట తండా, పెంచికలపాడు, గంగిమాన్‌దొడ్డి, తప్పెట్లమొర్సు, చాగదోన, చమన్‌ఖాన్‌దొడ్డి గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్‌ వీరభద్రప్ప, ఎంపీడీఓ చెన్నయ్య, డీటీ శివశంకర్‌, తదితరులు పాల్గొన్నారు.



పుల్లూరు గ్రామసభలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ నీలి శ్రీనివాసులు

ఇందిరమ్మ ఇళ్లపైనే గౌంతుక..

రాజోళి: మండలంలో జరిగిన గ్రామసభల్లో అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లపైనే ప్రజలు గొంతుక వినిపించారు. మండలంలోని తూర్పుగార్లపాడు, చిన్నధన్వాడ, పెద్ద తాండ్రపాడు గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకోసం భారీ సంఖ్యలో అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తిమ్మాపురంలో లబ్ధిదారుల జాబితా చదువుతున్న తహసీల్దార్‌ నరేష్‌

దరఖాస్తు చేసుకోవాలి..

ఇటిక్యాల : ప్రభుత్వ సంక్షేమ పతకాల కోసం ప్రజలు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్‌ నరేందర్‌ సూచించారు. మండల పరిధిలోని మునుగాల, షాబాద్‌, గోపాల్‌దిన్నే, శివనంపల్లి గ్రామాల్లో అధికారులు గ్రామసభ నిర్వహించారు. సర్వేలో పేర్లు లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఏఓ రవికుమార్‌, డీటీ నందిని, శేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన గ్రామసభలు..

ఎర్రవల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం, పుటాన్‌దొడ్డి, బట్లదిన్నె గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. అనంతరం దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ అజార్‌ మొహియుద్దీన్‌, తహసీల్దార్‌ నరేష్‌, ఆర్‌ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో ప్రజల ఆందోళన



భీమవరం గ్రామసభలో ఆందోళన చేస్తున్న గ్రామ ప్రజలు

అలంపూర్‌ రూరల్‌: భీమవరంలో జరిగిన గ్రామ సభలో లబ్ధిదారుల జాబితాలో అర్హుల పేర్లు లేవంటు ప్రజలు ఆందోళన చేపట్టారు. మండలంలోని భీమవరం, బుక్కాపూర్‌, శింగవరం–1జిల్లెలపాడ్‌లో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల జాబితా వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం, ఎంపీడీఓ పద్మావతి, తహసీల్దార్‌ మంజుల, ఏఓ నార్జున్‌ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్‌ ఏఈ రాజశేఖర్‌ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గందరగోళంగా గ్రామసభలు

అయిజ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వార్డుభలు రసాభాసాగా మారాయి. మున్సిపాలిటీలోని 2,6,10,14,18 వార్డులలో వార్డుసభలు నిర్వహించారు. అదే విధంగా మండలంలోని ఉత్తనూరు, బైనిపల్లి, యాపదిన్నె, కేశవరం, బింగుదొడ్డి, సింధనూరు, ఉప్పల క్యాంప్‌ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఉత్తనూరులో 70 మంది నిజమైన లబ్ధిదారుల పేర్లు జాబితాలో లేవని, అనర్హుల పేర్లు జాబితాలో ఉన్నాయని అధికారులపై మండిపడ్డారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని, ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలని అసహనానికి గురయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్‌ మేనేజర్‌ అశోక్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలు ఎప్పుడు..

గట్టు : ఆరు గ్యారెంటీల అమలు ఎప్పుడని, అప్పటి దాకా గ్రామ సభను నిర్వహించేది లేదంటూ పెంచికలపాడు గ్రామంలో బీఆర్‌ఎస్‌ నాయకులు అడ్డుకున్నారు. ప్రజాపాలన గ్రామసభను బుధవారం పెంచికలపాడు గ్రామంలో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బీఆర్‌ఎస్‌ నేత అంగడి బస్వరాజు తన అనుచరులతో గ్రామసభ వేదిక దగ్గరకు వచ్చి గ్రామను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ మల్లేష్‌ సంఘటనా స్థలానికి చేరుకుని బీఆర్‌ఎస్‌ నాయకులకు సర్ది చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభను నిర్వహిస్తున్నారని, ఏమైనా సమస్యలుంటే వినతిపత్రం రూపంలో అధికారులకు అర్జీ సమర్పించాలని సూచించారు. మరో వైపు కాంగ్రెస్‌ పార్టీకి చెందిన సరిత వర్గీయులు గ్రామసభలో అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫోటో మాత్రమే పెట్టి, నియోజకవర్గ ఇన్‌చార్జి సరిత ఫోటో పెట్టక పోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

మల్దకల్‌ : మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు యువకుడిపై మల్దకల్‌ పోలీసులకు ఫిర్యాదు చేశారు. లైంగిక దాడికి పాల్పడిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జోగుళాంబ సన్నిధిలో కేంద్ర మాజీ మంత్రి పూజలు

అలంపూర్‌ : దక్షిణ కాశీ అలంపూర్‌ క్షేత్ర ఆలయాలను మాజీ కేంద్ర సహాయ మంత్రి, ఆంధ్రప్రదేశ్‌ డోన్‌ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జోగుళాంబ అమ్మవారి, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధికి కృషి చేద్దాం



నియామక పత్రం అందజేస్తున్న యుగంధర్‌ గౌడ్‌

అలంపూర్‌ : బీసీల అభివృద్ధికి కృషి చేద్దామని బీసీ పొలిటికల్‌ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌ రాచాల యుగంధర్‌ గౌడ్‌ అన్నారు. పట్టణంలో బీసీ పొలిటికల్‌ జేఏసీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న యుగంధర్‌గౌడ్‌ ఉండవెల్లి మండల అధ్యక్షుడిగా ఎల్లగౌడును ఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర చైర్మన్‌ మాట్లాడుతూ...బీసీలు చైతన్యం కావాలన్నారు. రాజ్యాధికారం కోసం కలికట్టుగా పని చేద్దామన్నారు. పొలిటికల్‌ జేఏసీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. భవిష్యత్‌లో గ్రామ కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను సిద్ధ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం



ధరూరు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్‌ నర్సింగరావు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎంప్లాయ్‌మెంట్‌ అధికారి ప్రియాంక

కేటీదొడ్డి: విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా ఎంప్లాయ్‌మెంట్‌ అధికారి ప్రియాంక అన్నారు. బుధవారం మండలలంలోని ఇర్కిచేడు జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా 9, 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్‌ క్లాసులు, ప్రత్యేక కార్యచరణ నిర్వహించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీపీఓ నర్సింహులు, హెచ్‌ఎం ఎలీషా, కౌన్సిలర్‌ సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.


రుచితో పాటు శుచిగా ఉండాలి..

ధరూరు : విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం రుచితోపాటు శుచిగా ఉండాలని అదనపు కలెక్టర్‌ నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల కార్యాచరణ అమలుతీరును పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రాఘవేంద్రను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

మల్దకల్‌ : విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్‌ సూచించారు. బుధవారం మండలంలోని అమరవాయి, మల్దకల్‌ ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించడంతో పాటు ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



మాట్లాడుతున్న విద్యార్థిని

మల్దకల్‌ : బాలికలు ఆత్మస్థైర్యంతో జీవించి తమను తాము కాపాడుకోవాలని భరోసా బృందం సభ్యులు శిరీష, శ్వేత బాలికలకు సూచించారు. బుధవారం మల్దకల్‌ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్‌ ఆధ్వర్యంలో బాలికలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలికల రక్షణకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యంగా బాలికలు లైంగిక వేధింపులకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాలికలకు ఎలాంటి ఆపద తలెత్తినా 1098ను సంప్రదించి రక్షణ పొందాలని పేర్కొన్నారు. బాలికలు సామాజిక మాధ్యమాల ద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్ర అధికారుల పరిశీలన

సాక్షి ఎఫెక్ట్‌..



ఆరోగ్య మిత్ర సభ్యుడుతో బాధితుడు

ఉండవెల్లి : రేషన్‌ కార్డు లేదని సాక్షి పత్రికలో కార్డు రాదు.. వైద్యం అందదు అనే శీర్షిక ప్రచురించగా దానికి జిల్లా కలెక్టర్‌ సంతోష్‌ స్పందించి హైదరాబాద్‌లోని ఆరోగ్య శ్రీ ట్రస్ట్‌కు సమచారాం అందించడంతో బుధవారం ఆరోగ్య మిత్ర అలంపూర్‌ సీఎస్‌సీ అయ్యన్న మండల కేంద్రంలోని బాధిత చిన్నారులను పరిశీలించారు. తహసీల్దార్‌ హరికృష్ణకు బాధిత కుటుంబం రేషన్‌ కార్డు లేక పథకాలు రాకా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడంతో త్వరలో నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యుడు జానకిరాముడు సాక్షి పత్రికకు ధన్యవాదాలు తెలియజేశారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



కేటీదొడ్డి : పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బూత్‌లో రాజ్యాంగ గౌరవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మండల బీజేపీ నాయకుడు శ్రీపాధ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఎస్సీ, ఎస్టీ ప్రజలతో సమావేశం 24, 25 తేదీల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ హాస్టళ్లలో రాజ్యాంగంపై బీజేపీ నిబద్ధతను యువతలో ప్రచారం చేయాలన్న పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం మండలంలోని పాగుంట గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 26న గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి బూత్‌లో ఘనంగా నిర్వహించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు దేవేందర్‌ రెడ్డి, గోవిందు, కృష్ణకాంత్‌, వీరేష్‌, ఆంజనేయులు, రాజు, స్వామి, వెంటకప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో రక్తదానం

మానవపాడు: జిల్లా యువశక్తి ఫౌండేషన్‌ అధ్యక్షుడు రమేష్‌ ఆధ్వర్యంలో బుధవారం గర్భిణికి రక్తదానం చేశారు. మండల కేంద్రానికి చెందిన లక్ష్మీకి డెలివరీ కోసం గద్వాల ఏరియా ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్‌ చేశారు. ఆమెకు తెల్ల రక్తకణాలు తక్కువగా ఉన్నాయని, వెంటనే ఎక్కించాలని తెలుపడంతో యువశక్తి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో సభ్యుడు మహేష్‌ రక్తదానం చేశారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మధు, శ్రీను, రాజేష్‌, శివ, నటరాజ్‌, మహేష్‌ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

మానవపాడు : మండలంలోని నారాయణపురంలో ఫిబ్రవరి 7వ తేదీన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్కిల్‌ ఫ్రెండ్స్‌ యూత్‌ సభ్యులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి రూ. 15,016 మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌, రెండో బహుమతి రూ. 10,016 రాంబూపాల్‌రెడ్డి, లోకారెడ్డి, మూడో బహుమతి రూ. 5,016 భాస్కర్‌రెడ్డి విజేతలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు క్రీడాకారులు టీమ్‌లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

కళా ప్రదర్శన విజయవంతం చేద్దాం



బల్గెరలో కళా ప్రదర్శనలో నాయకులు

గట్టు : హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్‌ అధ్యక్షుడు బల్గెర ఏసన్న కోరారు. మంగళవారం రాత్రి మాచర్ల, బల్గెర గ్రామాల్లో లక్ష డప్పులు..వెయ్యి గొంతులు కళాప్రదర్శన నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌ జిల్లా ఇన్‌చార్జి డప్పు స్వామి ఆధ్వర్యంలో కళాకారులు కళాప్రదర్శన నిర్వహించారు. ఈనెల 29న మందకృష్ణ మాదిగ గద్వాలకు రానున్నరని, డప్పు కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమలలో ఎమ్మార్పీఎస్‌ కోకన్వీనర్‌ బండారి తూం డేవిడ్‌, ఎంజీ నర్సింహులు, బల్గెర మాజీ సర్పంచ్‌ సామేలు, సుదర్శన్‌, మాచర్ల లక్ష్మణ్‌ తదితరులు పాల్గొన్నారు.

డప్పుల బహూకరణ

అయిజ: ఎస్సీల్లో ఏబీసీడీ వర్గీకరణ కోసం నిర్వహిస్తున్న లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణానికి చెందిన దేవరాజు, ఆనంద్‌ 20 డప్పులు ఉచితంగా అందజేశారు. మున్సిపాలిటీలోని 4వ వార్డు కౌన్సిలర్‌ కలుకుంట్ల నాగమ్మ జ్ఞాపకార్థం డప్పులు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ఇంచార్జ్‌లు డప్పు స్వామి, రాజేష్‌, కళాకారుల జిల్లా అధ్యక్షుడు చరణ్‌ డప్పులు అందుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ చిన్న దేవన్న, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నడిబొడ్డున డప్పుల మోత మోగాలి..

అలంపూర్‌ రూరల్‌ : ఫిబ్రవరి 7న చలో హైదారబాద్‌లో జరిగే లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేసి హైదారబాద్‌ నడిబొడ్డున డప్పుల మోత మోగాలని డప్పు కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జగ్జీవన్‌ మాదిగ అన్నారు. బుధవారం రాత్రి అలంపూర్‌ పట్టణానికి లక్షల డప్పులు.. వెయ్యి గొంతుకలు యాత్ర వాహనం చేరుకుంది. పట్టణంలోని గాంధీ ఛౌక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్‌ మాట్లాడుతూ.. వచ్చే నెల 7న ఎస్సీల్లో ఏబీసీడీ వర్గీకరణలో భాగంగా అలంపూర్‌కు యాత్ర చేరుకుందని, ప్రతి ఒక్క డప్పు కళాకారులు, మాదిగలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సభ విజయవంతం చేయాలి

శాంతినగర్‌ : ఫిబ్రవరి 7న నిర్వహించనున్న లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకల సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్‌ జాతీయ నాయకుడు కొంకల భీమన్న పిలుపునిచ్చారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్‌లో స్టేట్‌ కోఆర్డినేటర్‌ డాక్టర్‌ డప్పు స్వామి కళాబృందం సభ్యులు ఎస్సీ వర్గీకరణ అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుడు భీమన్న మాదిగ మాట్లాడుతూ.. సభకు నియోజకవర్గంలోని మాదిగలంతా భారీ సంఖ్యలో తరలివచ్చి మాదిగల ఐక్యత చాటాలన్నారు. కార్యక్రమంలో పోగుల రాజేష్‌, చరణ్‌, హనుమంతు, ఆంజనేయులు, ఏసన్న, రామ్మోహన్‌, ఏసేపు, భీసన్నలు పాల్గొన్నారు.

ఎల్‌ఐసీలో ఉద్యోగాలు భర్తీ చేయాలి

గద్వాలన్యూటౌన్‌: ఎల్‌ఐసీలో ఉద్యోగాలను భర్తీ చేయాలని ఐసీఈయూ గద్వాల బ్రాంచ్‌ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు డిమాండ్‌ చేశారు. స్థానిక ఎల్‌ఐసీ కార్యాలయ ఆవరణలో బుధవారం భోజన విరామ సమయంలో గేట్‌ మీటింగ్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాస్ల్‌–3, కాస్లస్‌– 4 ఉద్యోగులు రిటైర్‌ అవుతున్నా, భర్తీ జరగడం లేదన్నారు. ఉద్యోగా భర్తీ లేకపోవడంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతుందన్నారు. వెంటనే భర్తీ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. ఆల్‌ ఇండియా ఇన్సూరెన్స్‌ ఎంప్లాయిస్‌ యూనియన్‌ను రికగ్నైజేషన్‌ చేయాలని కోరారు. 2012లో నియామకమైన ఉద్యోగులందరికి ఓల్డ్‌ పెన్షన్‌ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. కార్యక్రమంలో శివశంకర్‌, రాఘవేంద్ర, సుదర్శన్‌శెట్టి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడానికి కృషి

అలంపూర్‌ : ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. కర్నూల్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో సీఎం సహాయ నిధి కింద మంజూరైన ఎల్‌ఓసీని బుధవారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. అలంపూర్‌ మున్సిపాలిటీకి చెందిన సత్యనారయణ వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 5 లక్షల ఎల్‌ఓసీ మంజూరైనట్లు తెలిపారు. అదే విధంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని అలంపూర్‌ చౌరస్తాలో ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని వడ్డేర సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఉండవెల్లి : మండల కేంద్రంలో మాజీ సర్పంచ్‌ సౌంటి శ్రీనివాసులు తల్లి మృతి చెందారు. ఈ సందర్భంగా ఆమె భౌతికదేహానికి ఎమ్మెల్యే విజయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుంకన్న నాయకులు మగ్బుల్‌ బాషా, లోకారెడ్డి, కొండన్న, రైతు సంఘం సభ్యులు చిన్న నాగేంద్రం, శ్రీను, గోవిందు, అక్బర్‌ బాషా, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.